

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



గురువారం, 29 ఫిబ్రవరి 2024


# వామనుడిలా వైసీపీని అథఃపాతాళానికి తొక్కేస్తాం



- ★ 2024లో మరిచిపోలేని యుద్ధం వైసీపీకి ఇద్దాం
- ★ పొత్తు గెలవాలి– జగన్ పోవాలి అన్నదే మన ఎన్నికల నినాదం
- ★ పదేళ్ల నుంచి సొంత కష్టంతోనే పార్టీని నడుపుకొచ్చాను
- ★ జగన్ ఎన్ని తప్పులు చేసినా ఆయన మద్దతుదారులు వెనకేసుకొస్తారు
- ★ నన్ను నమ్మి నాతో నడిచేవారే నా వారు
- ★ మనలో మనం కలహించుకుంటే శత్రువుతో పోరాడలేం
- ★ మరోసారి జగన్ వస్తే రాష్ట్రం పూర్తిగా నాశనం
- ★ తల్లి, చెల్లిని తరిమేసేవాడిని సైకో అనే అంటారు
- ★ బాబాయ్ ని హత్య చేసినవాడు.. తోడబుట్టిన చెల్లిని గోడకేసి కొట్టినవాడితో యుద్ధం చేస్తున్నాం
- ★ అయిదుగురు కోసం అయిదు కోట్ల ప్రజల జీవితాలను పణంగా పెట్టేశారు
- ★ తాడేపల్లిగూడెం తెలుగు జన విజయకేతనం "జెండా" ఉమ్మడి సభలో ప్రసంగించిన శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: సిద్ధం... సిద్ధం... అంటున్న వైఎస్ జగన్ రెడ్డికి 2024 ఎన్నికల్లో మరిచిపోలేని యుద్ధం ఇద్దామని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రకటించారు. రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని, వీటన్నింటికీ సమాధానం చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. జనసేన– తెలుగుదేశం పార్టీల పొత్తు గెలివాలి... జగన్ పోవాలని పిలుపునిచ్చారు. బుధవారం తాడేపల్లిగూడెం సమీపంలోని పత్తిపాడులో జనసేన – తెలుగుదేశం పార్టీలు సంయుక్తంగా తెలుగు జన విజయ కేతనం "జెండా" భారీ బహిరంగ సభ నిర్వహించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు, శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఈ వేదిక నుంచి నాయకులకు, శ్రేణులకు, ప్రజలకి అభివాదం చేసి ఇరు పార్టీల జెండాలను రెపరెపలాడించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "మన పోరాటానికి, విజయానికి స్ఫూర్తి జెండా. 2024 సార్వత్రిక ఎన్నిల్లో ఇరు పార్టీల పొత్తు విజయానికి స్ఫూర్తిగా ఈ సభకు జెండా అని నామకరణం చేశాం. ఎలక్షన్ బూత్ ల్లో వైసీపీ రౌడీలు, గూండాలు దౌర్జన్యాలకు పాల్పడితే ఇదే జెండా కర్రతో వాళ్లకు బుద్ధి చెప్పొచ్చు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రోడ్లు అద్దాల్లా మెరిసిపోతున్నాయని, చదువులు పూర్తవ్వగానే విదేశాల్లో ఉద్యోగాలు వచ్చేస్తున్నాయని, మర్డర్లు, మానభంగాలు సినిమాల్లో తప్ప బయటెక్కడా లేవని వైసీపీ నాయకులు చెబుతున్నారు. రోడ్ల మీద ప్రయాణించాలంటే రోజుల సమయం పడుతోంది. అందుకే ఆర్థికంగా కొంచెం కష్టమైనా హెలికాఫ్టర్లు తీసుకొచ్చి తిరుగుతున్నాం. ఓజీ పారితోషికంతో రాజకీయ సభలకు వెళ్తున్నా.

### * ఆ ఐదుగురూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు

మాట్లాడితే క్లాస్ వార్ ... క్లాస్ వార్ అని మాట్లాడే జగన్... రాష్ట్రాన్ని ఐదుగురికి తాకట్టు పెట్టాడు. జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డి, మిథున్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి... వీళ్లయిదుగురు ప్రాంతాలతో సంబంధం లేకుండా పంచాయతీలు చేస్తూ కోట్లు కొల్లగొట్టి మనల్ని తిప్పలు పెడుతున్నారు. దీనిపై ఎవరైనా మాట్లాడితే వాళ్లపై కేసులు పెట్టి వేధిస్తున్నారు. వైసీపీ గూండాయిజాన్ని చూసి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. మీ వెనుక నేను, రాజకీయ ఉద్ధండులు శ్రీ చంద్రబాబు గారు ఉన్నాం. మా నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలను బెదిరించినా... తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మహిళలను భయపెట్టాలని చూసినా మక్కెలు విరగొట్టి మడత మంచం మీద పడుకోబెడతాం.

### * వామనుడిలా అథఃపాతాళానికి తొక్కుతాం



నేను తీసుకునే నిర్ణయాల్లో నా వ్యక్తిగత స్వార్థం ఉండదు. రాష్ట్ర, దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటాయి. ప్రజాకంటకుడి పాలన నుంచి ప్రజలను విముక్తి చేయడానికే పొత్తు నిర్ణయం తీసుకున్నాను. రాజకీయాల్లో సహకారం, సంఘర్షణ పక్కపక్కనే ఉంటాయి. 2024 సహకరించాల్సిన సమయం. మనం సహకారం అందించకుంటే రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోతుంది. మనలో మనం కలహించుకుంటే ప్రజాకంటకుడు మళ్లీ పీటమెక్కుతాడు. చంద్రబాబు లాంటి వ్యక్తితో పొత్తు పెట్టుకున్నాం అంటే దానికి ఒక కారణం ఉంది. ఆయన ఒక నగరాన్ని నిర్మించిన వ్యక్తి. రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలను తీసుకురాగలరు. ఆయన అనుభవం రాష్ట్రానికి మేలు చేస్తుందని పొత్తు పెట్టుకున్నాం. పొత్తులో భాగంగా 24 శాసనసభ స్థానాలు తీసుకుంటే ఇంతేనా అని వైసీపీ వాళ్లు మాట్లాడుతున్నారు. వాళ్లకు తెలియని విషయం ఏమిటంటే... బలి చక్రవర్తి కూడా వామనుడు మూడు అడుగులు అడిగితే ఇంతేనా అన్నాడు. నెత్తి మీద కాలు పెట్టి అథఃపాతాళానికి తొక్కితే కాని దాని లోతు ఎంతన్నది తెలియలేదు. రేపు ఎన్నికల ఫలితాల్లో కూడా వైసీపీ వాళ్లకు మనం ఎంతన్నది తెలుస్తుంది. ఇంతింతై వటుడింతయై అన్న చందంగా వైసీపీని అథఃపాతాళానికి తొక్కకపోతే నా పేరు పవన్ కళ్యాణ్ కాదు... నా పార్టీ జనసేన పార్టీ కాదు.



### * రాత్రికి రాత్రే రోడ్లు వేశారు

2019 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ ఒక్క శాసనసభ స్థానం గెలిస్తేనే వైసీపీ వణికిపోయింది. రోడ్ల దుస్థితిపై రాజమండ్రి పర్యటనకు వస్తున్నానంటే 10వ తరగతి ప్రిపేర్ అవుతున్న విద్యార్థిలా రాత్రికి రాత్రే రోడ్లు వేశావు. ఒక్క సీటు గెలిస్తేనే పరిస్థితి అలా ఉందంటే... రేపు 24 సీట్లు గెలిస్తే ఊహించుకోండి. వ్యూహం నాకు వదిలేయండి. జగన్ మాట్లాడితే నా వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడతాడు. నేను ఆయన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడాలంటే టన్నుటన్నుల సమాచారం ఉంది. జూబ్లిహిల్స్ సొసైటీ పెట్టినప్పటి నుంచి ఆయన నాకు తెలుసు. జగన్ ఇంతవరకు నా మంచితనం మాత్రమే చూశాడు. ఇక ఇప్పుడు యుద్ధం చూస్తాడు. నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి, మాజీ ముఖ్యమంత్రిని 53 రోజులు కక్ష కట్టి వైసీపీ నాయకుడు జైల్లో నిర్బంధించారు. ఆయన సతీమణిని వైసీపీ నాయకులు అనరాని మాటలు అన్నారు. ముక్కుపచ్చలారని చిన్నారి సుగాలి ప్రీతిని అత్యాచారం చేసి హత్య చేస్తే ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. అప్పుల పాలై కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే ఈ వైసీపీ నాయకుడు ఆదుకోలేదు. కౌలు రైతుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను మోసం చేసిన వ్యక్తి జగన్. నేను వీళ్లకు ఈ రోజు నిలబడకపోతే రేపు మన నాయకులకు, జనసైనికులకు కష్టం వస్తే ఎవరూ రారు. గోబెల్స్ లా ప్రచారం చేసుకుంటున్న జగన్ కు చివరకు గోబల్స్ కు పట్టిన గతే పడుతుంది.

### * శ్రీ మోడీ అప్పుడే చెప్పారు

జగన్ మూడు ముక్కల ముఖ్యమంత్రి. ఎవరైనా అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలి. ఈ ముఖ్యమంత్రి రాజధాని వికేంద్రీకరణ చేశాడు. నేను మరోసారి ఉద్ఘాటిస్తున్నాను... ఆంధ్రప్రదేశ్ కు అమరావతే రాజధాని. 2014లో నరేంద్రమోదీ గారే చెప్పారు. జగన్ అధికారంలోకి వస్తే ఆంధ్రాను స్కాం ఆంధ్రాగా మారుస్తాడని. ఈ రోజు రాష్ట్రాన్ని దోపిడీ ఆంధ్రాగా జగన్ మార్చాడు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి లేక వలసలు వెళ్లిపోతున్నారు. ఎంతసేపూ సంక్షేమం అందిస్తున్నాం... సంక్షేమం అందిస్తున్నాం అని మాట్లాడుతున్నారు. మీ తాత సంపాదించిన ముల్లె నుంచి ప్రజలకు ఇస్తున్నావా... ప్రజల సొమ్ము ప్రజలకు ఖర్చు పెట్టి.. మీదేదో ఇచ్చినట్లు బిల్డప్ ఎందుకు? సీపీఎస్ పేరిట ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేశాడు. ఇళ్లపట్టాల పేరుతో ప్రజలను మోసం చేశాడు. ప్రజల వద్దకే పాలన అంటూ భీమ్లా నాయక్ సినిమాకు కలెక్టర్లతో సినిమా టికెట్లు అమ్మించడం తప్ప.. ప్రజలకు చేసింది ఏమీ లేదు. యువత కూడా ఒక్కసారి ఆలోచన చేయాలి. రూ. 10 వేలు చేతిలో పెట్టే ముఖ్యమంత్రి కావాలా? లేక మీరు రూ.లక్ష సంపాదించే మార్గం చూపించే ముఖ్యమంత్రి కావాలా? మీరే నిర్ణయించుకోండి. మనం చిన్న ఉద్యోగం చేయాలంటే కాండక్ట్ సర్టిఫికేట్ కావాలి. ముఖ్యమంత్రి, గుండా ఎమ్మెల్యేలకు కాండక్ట్ సర్టిఫికేట్ అవసరం లేదా? మనల్ని పాలించే వాడు మనకంటే ఉన్నతంగా ఉండాలి. అంతే తప్ప దొంగల్ని, దోపిడీదారులను ఎన్నుకుంటే మనమే బాధపడాల్సి వస్తుంది.

కొనసాగింపు 2వ పేజీలో...

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 29 ఫిబ్రవరి 2024






*** సలహాలు, సూచనలు కాదు... యుద్ధం చేసేవాళ్లు కావాలి**

ముఖ్యమంత్రి జగన్ లా మన దగ్గర లక్షల కోట్ల ఆస్తులు లేవు. తెలుగుదేశం పార్టీలా అనుభవం ఉన్న వ్యవస్థలు లేవు. నియోజకవర్గానికి రూ. 50 కోట్లు ఖర్చు చేసే నాయకులు లేరు. ఇటుక ఇటుక పేర్చి ఇళ్లు కడుతున్నాం. అతి త్వరలోనే కోట కడతాం. సామాన్యుడి రాజకీయం చేస్తే వైసీపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. అధికారం ఎప్పుడు వాళ్ల కోటలోనే ఉండాలనుకుంటున్నారు. మనం వ్యూహాలు వేస్తే భరించలేకపోతున్నారు. సామాన్యుడు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో వైసీపీకి చూపిస్తాం. పొత్తులు పెట్టుకుంటాం... వైసీపీ ఫ్యాక్షన్ కోటలు బద్దలు కొడతాం. నాకు సలహాలు సూచనలు అవసరం లేదు. యుద్ధం చేసే నాయకులు కావాలి. జగన్ దాష్టీకానికి ఎదురొడ్డి నిలబడే యువత కావాలి. నాకు సలహాలు ఇచ్చే వాళ్లకు ఒకటే చెబుతున్నాను. సొంత బాబాయ్ ని హత్య చేసినవాడు.. తోడబుట్టిన చెల్లిని గోడకేసి కొట్టినవాడితో యుద్ధం చేస్తున్నాం. మనం యుద్ధం చేస్తేనే జగన్ లాంటి దుర్మార్గుడు తగ్గుతాడు. యుద్ధం చేసి కూలగొడితేనే మూల కూర్చుంటాడు.


*** పోల్ మేనేజ్మెంట్ తెలుసా?**

జనసైనికులు సిద్ధంగా ఉన్నా... ప్రజలు మన వైపు ఉన్నా... పోల్ మేనేజ్మెంట్ మనకు తెలుసా? అన్ని బూత్ లకు ఏజెంట్లు ఉన్నారా? అనేది మనమంతా ఆలోచించాలి. ఇదంతా అర్ధం చేసుకొనే పొత్తుకు సిద్ధపడ్డాను. ప్రజాస్వామ్యాన్ని నెగ్గించడం కోసం కాస్త తగ్గాను. కొంతమంది మద్దతుదారులు నా నిర్ణయాన్ని ప్రశ్నిస్తున్నారు. జగన్ వాళ్ల బాబాయ్ ను మర్డర్ చేసినా... లక్షల కోట్లు దోచుకున్నా... దళితుడిని చంపి డోర్ డెలవరీ చేసినా వాళ్ల మద్దతుదారులు ఆయన్ను వెనకేసుకొస్తారు. నేను పదేళ్లలో ఎలాంటి అవినీతి చేయకపోయినా... ఇప్పటి వరకు పదవులు అనుభవించకపోయినా.. కష్టపడి సంపాదించిన సొమ్ము పార్టీ కోసం ఖర్చు చేసినా నన్ను ప్రశ్నిస్తారు. మీరు నిజంగా నా వాళ్లు అయితే నాతో నడుస్తారు. నన్ను శంకించేవాడు నా వాడు ఎప్పటికీ కాదు.


*** తల్లి, చెల్లిని తరిమేసినవాడిని సైకో అనకపోతే ఏమంటారు..?**

పవన్ కళ్యాణ్ తో స్నేహమంటే చచ్చే వరకు... పవన్ కళ్యాణ్ తో శత్రుత్వం అంటే అవతలి వాడు పోయే వరకు.... జగన్ ఇద్దరు కలిస్తే చూడలేడు. నలుగురు నవ్వుకుంటే ఓర్వలేడు. పదిమంది పచ్చగా ఉంటే భరించలేడు. బాబాయ్ ను చంపి, సొంత తల్లి, చెల్లిని తరిమేసినవాడిని ఏమంటారు... దాష్టికుడు, సైకో అంటారు. జగన్ కు తెలిసినంత వరకు పవన్ కళ్యాణ్ అంటే మూడు పెళ్లిళ్లు రెండు విడాకులు అని మాట్లాడతాడు. నాలుగు పెళ్లిళ్లు అని కూడా అంటాడు. నాకు నాలుగో పెళ్లి ఎప్పుడు జరిగిందో నాకే తెలియదు. ఒక వేళ నాలుగో పెళ్లాం జగన్ అయి ఉండొచ్చు. అందుకే నాలుగో పెళ్లాం అంటూ మాట్లాడతాడు. నిజానికి పవన్ కళ్యాణ్ అంటే ... ఎగిరే జాతీయ జెండా, ఆంధ్ర ప్రజల భవిష్యత్తు, కన్నీళ్లు తుడిచే చేయి, పెద్దోళ్ల భుజంపై కండువా, ప్రాణాలు కాపాడే 108, ఆడబిడ్డలకు అండగా ఉండే రాఖీ... నిన్ను పాతాళానికి తొక్కే వామనుడు. తాడేపల్లిగూడెం నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నాను. వైసీపీ విధ్వంస పాలనకు చరమ గీతం పాడుతాం. శాంతి, సుస్థిరత ఏర్పాటు చేస్తాం. పొత్తు గెలవాలి జగన్ పోవాలి. వైసీపీ నేలమట్టం అవ్వాలి'' అన్నారు.

## వైసీపీ దాష్టీక విముక్త రాష్ట్రం కోసమే జనహిత పొత్తు



*** జనసేన – తెలుగుదేశం పొత్తు సూపర్ హిట్**
*** రాష్ట్ర అభివృద్ధిపై కూటమి వద్ద బ్లూ ప్రింట్ ఉంది**
*** పొత్తు విజయం కోసం పనిచేసేవారందరికీ తగిన గౌరవం ఇచ్చే బాధ్యతను మేం తీసుకుంటాం**
*** ముఖ్యమంత్రి మానసిక స్థితే దుర్మార్గమైంది**
*** జగన్ కు రాజకీయం కేవలం వ్యాపారం మాత్రమే**
*** ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు చూపించగల బ్లఫ్ మాస్టర్ జగన్**
*** ఏం పొడిచావని వై నాట్ 175 అంటున్నావ్..?**
*** 2014లో రాష్ట్ర క్షేమం కోసం నిస్వార్ధంగా మద్దతు తెలిపిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్**
*** తెలుగు జన విజయకేతనం ''జెండా'' ఉమ్మడి సభలో మాట్లాడిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు**



శతఘ్ని న్యూస్: 'అమరావతిపై తన మాట శాసనమండలిలో నెగ్గలేదని ఏకంగా ఆ సభనే రద్దు చేయాలనుకున్న పెత్తందారుడు... మాస్కు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను పిచ్చోడని ముద్ర వేసి చంపేసిన దుర్మార్గుడు.. గత ప్రభుత్వంలో అమరావతిలో విద్యాసంస్థలను నెలకొల్పారనే కోపంతో ఆ విద్యా సంస్థలకు నీళ్లు ఇవ్వకుండా, రోడ్లు వేయకుండా హింసించిన మూర్ఖుడు... పేదవాడికి రూ.5 లకే అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను రద్దు చేసిన దాష్టీకుడు... భారతదేశానికి క్రికెట్ ఆడిన రాష్ట్ర క్రికెటర్ హనుమ విహారిని సైతం వేధించి పంపేసిన టెర్రరిస్టు ఆలోచనలు కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రికి మానసిక స్థితే సరిగా లేద'ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అన్నారు. ఆస్తి పంపకాల్లో సొంత చెల్లి తనకు అన్యాయం జరిగిందని వేరే పార్టీలోకి వెళితే, ఆమెపై సోషల్ మీడియాలో వికృత ప్రచారం చేయించిన మనస్తత్వం కలిగిన వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. గత ఎన్నికల్లో పాదయాత్రలు చేసి కనిపించిన ప్రతి ఒక్కరికీ ముద్దులు పెట్టిన వ్యక్తి.. ముఖ్యమంత్రి అయ్యాక అదే ప్రజల్ని పిడి గుద్దులు గుద్దుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. జగన్ కు రాజకీయం అంటే కేవలం వ్యాపారం మాత్రమే అన్నారు. తాడేపల్లిగూడెం సమీపంలోని పత్తిపాడు వద్ద బుధవారం జనసేన – తెలుగుదేశం పార్టీల ఉమ్మడి మొదటి ఎన్నికల సభ తెలుగు జన విజయకేతనం ''జెండా'' సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ...''

కొత్తగా పాలనలోకి వచ్చిన ఏ ముఖ్యమంత్రి అయినా ఏదైనా ప్రజలకు ఉపయోగపడే కార్యం చేసి పాలన మొదలుపెట్టాలనుకుంటాడు. ఈ సైకో మనస్తత్వం ఉన్న ముఖ్యమంత్రి మాత్రం ప్రజలు బాధలు, వెతలు చెప్పుకునే ప్రజా వేదికను కూల్చి పాలన మొదలుపెట్టాడు. జనవరి 1 వస్తుందంటే ప్రజలకు ఉపయోగపడే నిర్ణయం ఏ నాయకుడు అయినా తీసుకొని, వారికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు చెబుతాడు. ఈ క్రిమినల్ మెంటాలిటీ ఉన్న ముఖ్యమంత్రి మాత్రం జీవో నంబరు 1 ద్వారా పత్రికలపై ఆంక్షలు, నియంతృత్వం తీసుకొచ్చేలా, ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టేలా ఆదేశాలు ఇస్తాడు. ప్రజాస్వామ్యాన్ని ప్రతిక్షణం అపహాస్యం చేయడమే ఇతడికి తెలిసిన విద్య. తనకు ఎదురు చెప్పేవారిని అంతమొందించడమే అసలు నైజం. ఇతడి మానసిక స్థితే సరిగా లేదు. ఇప్పటి వరకు దేశంలో ఏ ముఖ్యమంత్రిని అయినా సైకో అని పిలిచారా..? తీసుకునే నిర్ణయాలు సైకో నిర్ణయాలు అన్నారా..? మన రాష్ట్ర ముఖ్యమంత్రిని మాత్రమే ప్రజలు ఇలా పిలుచుకునే దుస్థితి వచ్చింది.

*** 2014లో నిస్వార్ధంగా మద్దతు ఇచ్చిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్**

రాష్ట్రం కోసం నిస్వార్థంగా ఆలోచించే బలమైన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కనీసం రాజధాని కాని, సరైన వసతులు గాని లేకుండా ఆర్థిక కష్టాలు ఉన్న సమయంలో 2014 ఎన్నికల్లో నిస్వార్ధంగా అప్పటి తెలుగుదేశం, బీజేపీ కూటమికి మద్దతు పలికిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు ఆయన అందించిన సహకారం ఎనలేనిది. ఇప్పుడు మరోసారి విధ్వంసం అయిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి దశదిశా చూపించడానికి మళ్లీ ఇప్పుడు రెండు పార్టీలు ఏకమయ్యాయి. రాష్ట్రాన్ని వైసీపీ విముక్తం చేసి, మళ్లీ పునర్నిర్మించే బాధ్యతను తీసుకుంటాం. ఓ వ్యక్తి అహంకారం వల్ల రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది. ప్రశ్నించే, పోరాడే తత్వం ఉన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రంలో జరుగుతున్న పాలన చూసి కలిసి ప్రయాణం చేయాలని నిర్ణయించడం శుభ సూచకం. రాష్ట్రానికి ఏ అన్యాయం జరిగినా దానిపై చాలా సీరియస్ గా స్పందించే నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు.

*** మాది ప్రజలు కుదిర్చిన పొత్తు**

నాకు కాని, శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కాని అధికారంకావాలనే లక్ష్యంతో పెట్టుకున్న పొత్తు కాదు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి చాలా కీలకం. రాష్ట్రానికి నవోదయం రావాలంటే ఈ దాష్టిక వైసీపీ పాలన పోవాలి. మాది ప్రజలు కోరుకుంటున్న, కుదిర్చిన పొత్తు. రాష్ట్రానికి వెలుగులు తీసుకొచ్చే పొత్తు. కష్టాల్లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్న పొత్తు. పుట్టబోయే బిడ్డల భవిష్యత్తును నిర్దేశించే పొత్తు. కష్టాలు, కడగండ్లలో నిండిన విధ్వంసం అయిన రాష్ట్రాన్ని ఒడ్డుకు చేర్చబోయే పొత్తు. హత్యకు గురవుతున్న ప్రజాస్వామ్యాన్ని బతికించే పొత్తు. వైసీపీ దొంగలపై సమరనాదం చేసే పొత్తు. రెండు పార్టీల తాడేపల్లిగూడెం సభ తాడేపల్లి ప్యాలెస్ వణికేలా చేస్తుంది.

కొనసాగింపు తదుపరి పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 29 ఫిబ్రవరి 2024





ప్రజలంతా మళ్లీ మనకు మంచి రోజులు రాబోతున్నాయని అర్థం చేసుకుంటారు. రాష్ట్రాన్ని ఎలా ముందుకు నడిపించాలనే దానిపై కూటమి ప్రభుత్వానికి బ్లూ ప్రింట్ ఉంది. అధికారంలోకి రాగానే దీన్ని సమర్థంగా అమలు చేస్తాం. ఆంధ్రప్రదేశ్ కు సమర్ధ వనరులు ఉన్నాయి. నదులు, విశాలమైన తీరం, మంచి నేల, ఖనిజాలతో కూడిన అపార సంపద ఉంది. అభివృద్ధి చేసుకునేందుకు అనేక దారులు ఉన్నాయి. వీటిని వినియోగించుకోవాలి. కోతలు లేని పథకాలు, బాదుడు లేని సంక్షేమం, పెట్టుబడులు తెచ్చే సంపద సృష్టి, సమృద్ధిగా నీళ్లు ఇచ్చి రైతును బతికించే ఆలోచన, ఉద్యోగాలతో యువతకు దారి చూపించే ఉత్సాహాన్ని ఇచ్చే ప్రణాళిక మా దగ్గర ఉంది. ఉమ్మడి మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది. బీసీ, ఎస్సీల కోసం ప్రత్యేక డిక్లరేషన్ ఉంటుంది. అలాగే అన్ని రంగాలను గాడిలో పెట్టే విజన్ కూడా ఉంది. త్వరలోనే ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేస్తాం.

*** మన పొత్తు సూపర్ హిట్ సినిమా**

ఒక్క ఛాన్స్ అని అడుగుతూ ఊరూరా తిరుగుతున్నాడని ప్రజలు బాహుబలి రేంజ్ లో జగన్ ను ఊహిస్తే అది పూర్తిగా ఫ్లాప్ సినిమా అయిందని గ్రహించారు. ఈ ఫ్లాప్ సినిమాకు మరో సీక్వెల్ ఉండదు. జగన్ కు మరోసారి అవకాశం ఉండదు. జనసేన – తెలుగుదేశం పొత్తును ప్రజలే సూపర్ హిట్ చేశారు. రాష్ట్రాన్ని నాశనం చేసిన వైసీపీని తగులబెట్టడానికి అగ్నికి వాయువు తోడైంది. ఈ వాయువే శ్రీ పవన్ కళ్యాణ్ గారు. ఇక రాష్ట్రంలో వైసీపీ బుగ్గి కావడం ఖాయం. మన గెలుపును ఎవరూ ఆపలేరు. చాలా బాధ్యతగా అభ్యర్థులను ఎంపిక చేశాం. మన అభ్యర్థులంతా చదువుకున్న వాళ్లయితే, వైసీపీ అభ్యర్థులంతా బూతులు, మాఫియా నేతలు ఉన్నారు. కులాలు కూడుపెట్టవు. మంచి పాలన వలనే మన బతుకులు బాగు పడతాయని ప్రజలు గుర్తించాలి. చెడు వ్యక్తి పాలన చేస్తే ఆ కులంలోని వారు కూడా సుఖంగా ఉండరు. రాష్ట్రం కోసం మేం ఎలాంటి త్యాగాలకు అయినా సిద్ధంగా ఉన్నాం. తెలుగు జాతిని ప్రపంచంలోనే నంబరు 1గా తయారు చేయాలి. వైసీపీ నాయకుడు మాట్లాడితే వై నాట్ 175 అంటున్నాడు. ప్రజలంతా నువ్వేం పొడిచావ్ అని వై నాట్ 175 అంటున్నావ్ అని ప్రశ్నిస్తున్నారు. వై నాట్ జాబ్ క్యాలెండర్... వై నాట్ డీఎస్సీ, వై నాట్ ఉచిత ఇసుక అని ప్రశ్నిస్తున్నారు. మనం ఇప్పుడు వై నాట్ పులివెందుల అందాం. అక్కడ కూడా జగన్ లేకుండా చేద్దాం. ఈ ముఖ్యమంత్రి ఎంత నియంత ధోరణితో పాలించాడంటే శ్రీ పవన్ కళ్యాణ్ గారు విమానంలో వెళ్లేందుకు అనుతించరు.. ప్రజలకు అభివాదం చేసేందుకు అనుమతించరు... శ్రీ చిరంజీవి గారిని, శ్రీ రాజమౌళి వంటి దర్శకులను అవమానిస్తాడు. అసలు ముందుగా హు కిల్డ్ బాబాయ్ అనేది జగన్ జవాబు చెప్పాలి. ప్రజలకు ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్లు చేసి కనికట్టు చేయడానికి జగన్ బాగా అలవాటు పడ్డాడు. కుప్పం ప్రజలకు సైతం బ్రాంచ్ కెనాల్ ద్వారా నీరు ఇస్తున్నామని సెట్టింగ్ వేసి, ఉదయానికి నీరే కాదు.. ఏకంగా కాలువే లేకుండా చేసిన బ్లఫ్ మాస్టర్.

*** అందరికీ న్యాయం చేస్తాం**

పొత్తులో భాగంగా అందరికీ సీట్లు ఇవ్వడం సాధ్యం కాదు. కాని శ్రీ పవన్ కళ్యాణ్ గారు నేను ఆలోచించింది ఏమిటంటే ఎన్నికల్లో బలంగా పని చేసిన ప్రతి కార్యకర్త, నాయకుడికి తగిన గౌరవం ఇచ్చే బాధ్యతను మేం తీసుకుంటాం. కలిసి అడుగులు వేస్తున్నాం. ఏ పార్టీ ఎక్కువా కాదు... ఎవరూ తక్కువ కాదు. కలిసి, కలివిడిగా పనిచేయాలి. ఈ సైకో పాలనను అంతం చేయాలి. 40 రోజులు విశ్రమించకుండా పనిచేద్దాం. ఇక నుంచి ఆంధ్రప్రదేశ్ అన్ స్టాపబుల్ కావాలి.'' అన్నారు.




## చెన్నంశెట్టిపల్లి హెల్పింగ్ హాండ్స్ ఎన్నారై కువైట్ ఆధ్వర్యంలో జనసేన-టిడిపి ఆత్మీయ సమావేశం




శతఘ్ని న్యూస్: కువైట్, ఫర్వానియ ప్రాంతంలో ఉన్న నౌషాద్ రెస్టారెంట్ సభ ప్రాంగణముగా చెన్నం శెట్టిపల్లి హెల్పింగ్ హాండ్స్ ఎన్నారై కువైట్ అధ్యక్షులు జిగిలి ఓబులేసు గారి ఆధ్వర్యంలో ఘనంగా అతిరథ మహారథుల సమక్షంలో జనసేన టిడిపి ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్లు కంచన శ్రీకాంత్, రామచంద్ర నాయక్, కువైట్ కన్వీనర్లు పగడాల అంజన్ కుమార్, ఆకుల రాజేష్, గల్ఫ్ జనసేన కువైట్ మీడియా ప్రతినిధి మర్రి రెడ్డి రాయల్, తెదేపా ఎన్నారై ఎంపవర్మెట్ అధ్యక్షులు కుదరవల్లి సుధాకర్ రావు పాల్గొనడం జరిగింది. అంతేకాకుండా కరోనా కష్ట కాలంలో ఎన్నో సేవలు అందించిన గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్ కంచన శ్రీకాంత్ కి చెన్నంశెట్టిపల్లి హెల్పింగ్ హాండ్స్ వారు సేవారత్న విశిష్ట పురస్కార అవార్డుతో సత్కరించి,శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిన గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ చెన్నంశెట్టిపల్లి హెల్పింగ్ హాండ్స్ ఎన్ఆర్ఐ కువైట్ వారు నా సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేయడం నాకు ఎంతో గర్వంగా ఉందని ఈ అవార్డు నా ఒక్కడిదే కాదని నాతో ప్రయాణించిన ప్రతి ఒక్కరదని తెలియజేసుకుంటున్నానని తెలిపారు. అంతేకాకుండా చెన్నం శెట్టిపల్లి వాసులు కువైట్ లో కొన్ని సంవత్సరాల నుండి ఊరు బాగుకోసం మేము సైతం అంటూ ఎన్నో సేవా కార్యక్రమాలను చేయడం జరిగిందని అందులో భాగంగా పాఠశాల భవనం, అంగన్వాడి కేంద్ర భవనం, రోడ్డు ప్రమాద బారిన పడి ఆర్థిక పరిస్థితుల్లో ఇబ్బందిగా ఉన్న వారికి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సహాయ సేవా కార్యక్రమాలు చేశారని ఆయన అన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి కూటమి విజయకేతనం ఎగరేయాలని దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గల్ఫ్ జాతీయ కన్వీనర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రేమే లక్ష్యం సేవే మార్గం అనే నినాదంతో సేవా కార్యక్రమాలను వారి గ్రామ అభివృద్ధి కోసం చేస్తూ రాజకీయ రంగంలో కూడా తమ ముద్ర ఉండాలని కోరుకుంటూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నీతి నిజాయితీగల పార్టీలకు సపోర్ట్ చేసి ఈ అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించాలని కంకణం కట్టుకొని ఈరోజు జనసేన టిడిపి ఆత్మీయ సమావేశం నిర్వహించిన చెన్నం శెట్టిపల్లి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని, రానున్నది జనసేన టిడిపి ప్రభుత్వమని తిరిగి మనమంతా కలిసికట్టుగా పని చేయాలని తెలియజేశారు. గల్ఫ్ కువైట్ జనసేన కన్వీనర్ అంజన్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ కో హఠావ్, ఆంధ్రరాష్ట్రకు బచావో అనే నినాదంతో మనమంతా ముందుకు వెళ్లాలని ఈరోజు ఈ సమావేశంలో తీర్మానించిన విధంగా మనమంతా మన బంధుమిత్రులను మన యొక్క పార్టీల సిద్ధాంతాలను తెలియజేసి ఓటు బ్యాంకు మంచి విధంగా మనం ప్రయత్నించాలని గెలుపే ధ్యేయంగా అధికారమే లక్ష్యంగా పనిచేయాలని తెలియజేశారు. తెదేపా నేత కుదరవల్లి సుధాకర్ రావు మాట్లాడుతూ ఎన్నో సంక్లిష్ట సమస్యల మధ్య ఆంధ్ర రాష్ట్రం అటుడికి పోతుందని రాష్ట్రాన్ని రావణకాష్టంగా మలిచిన ఈ సైకో ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు మనం విశ్రమించకూడదని తెదేపా జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే విధంగా మనమంతా పాటుపడాలని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ప్రతి ఒక్కరూ వారి వారి భావాలను ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య సభ్యులు జగిలి ఓబులేసు చెన్నంశెట్టి రాంబాబు, జగిలి రామాంజనేయలు, జగిలి రామకృష్ణ, చిన్నంశెట్టి అంజి, చెన్నంశెట్టి రామాంజనేయులు, చెన్నంశెట్టి హరిప్రసాద్, చెన్నంశెట్టి నాగరాజా, చెన్నంశెట్టి సుధాకర, సివి నాగరాజా, సి ఆదినారాయణ, దూదిమణి శ్రీను, దూదిమణి లక్ష్మినారాయణ, గూటి రామ్మోహన, జగిలి బండయ్య, జగిలి రవి, జగిలి మోహన, జగిలి పెద్ద ఓబులేసు, ఈశ్వరయ్య, కాలే గురుప్రసాద్, కాలే గురునాథ, శ్రీకాంత్ రెడ్డిచెర్ల ఆంజనేయలు, ఆకుల అశోక్, సివి రమణ, ఈసు నాగేంద్ర, రమణ సుధాకర పురం శివయ్య రాచయ్య సుబ్బరాయుడు ప్రేమ్ రాయల్ బాల రాయల్ చలపతి రాజేష్ శంకర రెడ్డి రాయల్ హరీష్ బాషా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 29 ఫిబ్రవరి 2024






# జగన్ రెడ్డి దుష్ట పాలనపై యుద్ధానికి సిద్ధం

* వైసీపీ సర్కారు వ్యవస్థలను నిర్వీర్యం చేసింది
* బ్రిటీష్ తరహాలో విభజించి పాలిస్తున్నారు
* రాష్ట్రానికి జనసేన ఆలోచన.. టీడీపీ అనుభవం అవసరం
* దుర్మార్గ పాలన అంతమొందించేందుకే జనసేన, టీడీపీ కలయిక
* వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా వేసిన తొలి అడుగు తాడేపల్లిగూడెం సభ
* తెలుగు జన విజయకేతనం సభ వేదిక నుంచి సమర శంఖం పూరించిన జనసేన, టీడీపీ నాయకులు

శతఘ్ని న్యూస్: సిద్ధమా అంటూ రోడ్డెక్కిన జగన్ రెడ్డిపై యుద్ధం చేసి ఓడించేందుకు రాష్ట్ర ప్రజానికం సిద్ధంగా ఉండాలని జనసేన, టీడీపీ అగ్ర నాయకులు ఆకాంక్షించారు. ఆలోచనతో కూడిన జనసేన జెండా.. అనుభవంతో కూడిన టీడీపీ జెండాల కలయిక రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఇస్తుందన్నారు. దుర్మార్గ పాలనను అంతమొందించేందుకు, రాష్ట్రానికి సుపరిపాలన అందించేందుకే జనసేన, టీడీపీ పొత్తు ఏర్పడినట్టు తెలిపారు. బుధవారం తాడేపల్లిగూడెం శివారు, పత్తిపాడు వద్ద జనసేన, టీడీపీ సంయుక్తంగా నిర్వహించిన తెలుగు జన విజయకేతనం జెండా బహిరంగ సభా వేదిక నుంచి ఇరు పార్టీల నేతలు ప్రసంగించారు. ఇరు పార్టీల నుంచి 600 మంది నాయకులు వేదికపై ఆశీనులు కాగా, లక్షలాది మంది జనసేన, టీడీపీ కార్యకర్తల సాక్షిగా సమరనాదం చేశారు. ఈ సందర్భంగా ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూ దుర్మార్గ వైసీపీ ప్రభుత్వాన్ని పారద్రోలే లక్ష్యంతో నిర్వహించిన ఈ సభ వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం వేసిన తొలి అడుగుగా అభివర్ణించారు.



*** టీడీపీ, జనసేన కూటమి 160 స్థానాలు గెలుచుకుంటుంది : శ్రీ అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు**

తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు శ్రీ అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. "టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభ ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో నవశకాన్ని లిఖించబోతున్నాం. సిద్ధమా అని రోడ్డు ఎక్కినవాడిని యుద్ధం చేసి ఓడించేందుకు ఈ సభ మొదటి అడుగు. నాడు టీడీపీ ఆవిర్భావం సమయంలో ఎన్టీఆర్ నాలుగు మాటలు చెప్పారు. శ్రామికుడి శ్రమ, కార్మికుడి కండలు, పేదల ఆకలి మంటలు, ఆడపడుచుల ఆర్తనాదాల నుంచి పుట్టిన పార్టీ టీడీపీ అన్నారు. ఇప్పుడు జనసేన, టీడీపీ పొత్తు సైతం కార్మికులు, కర్షకులు, యువత, నిరుద్యోగులు, పారిశ్రామికవేత్తలు.. యావత్ రాష్ట్ర ప్రజానీకం కోరుకున్న పొత్తు. గడచిన ఐదేళ్లలో జగన్ పాలనలో మోసపోయిన ప్రజలు కోరుకున్న పొత్తు ఇది. టీడీపీ, జనసేన కలసి పని చేస్తే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 160 స్థానాలతో కూటమి ఘన విజయం సాధించడం ఖాయం అని అన్నారు.

*** ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకోండి : శ్రీ నందమూరి బాలకృష్ణ, హిందూపురం శాసనసభ్యులు**

హిందూపురం శాసనసభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణ గారు మాట్లాడుతూ.. "పేదల కోసం శ్రీ ఎన్టీఆర్ గారు పెట్టిన పార్టీ టీడీపీ. బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చి అధికార పీఠంపై కూర్చోబెట్టిన నాయకులు శ్రీ ఎన్టీఆర్ గారు. అదే స్ఫూర్తితో శ్రీ చంద్రబాబు నాయుడు గారు పార్టీని ఎంతో క్రమశిక్షణతో ముందుకు తీసుకువెళ్తున్నారు. ప్రపంచంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీకి ఉంది. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ఫీజు రీ ఎంబర్స్ మెంటు ఎత్తేసి విద్యార్థులను, డ్రిప్ ఇరిగేషన్ లాంటి పథకాలు ఎత్తేసి రైతులను ఈ ప్రభుత్వం మోసం చేసింది. యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారు, మహిళలకు రక్షణ లేకుండా చేశారు. వాళ్లు పని చేయరు. పని చేసిన వారిని వెక్కిరిస్తారు. దమ్ముంటే ప్రజల ముందు చర్చకు రండి ఎవరి అభివృద్ధి ఎంతో తేల్చుకుందాం అంటే ముందుకు రాలేరు. అధికార పీఠం మీద కూర్చుని గొప్పలు చెప్పుకుంటూ ముందుకు వెళ్తున్నారు. బ్రిటీష్ పాలకుల తరహాలో రాష్ట్రాన్ని కుల, మతాల పేరిట విభజన చేసి ప్రజల మధ్య చిచ్చు పెడుతూ తిరిగి అధికారం సాధించేందుకు కుట్రలు పన్నుతున్నారు. ప్రజలు దీన్ని గుర్తిస్తే టీడీపీ, జనసేన కూటమి ఖచ్చితంగా అధికారంలోకి వచ్చి తీరుతుంది. ఓటు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి. జవాబుదారీతనంతో రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరుతున్నాను" అన్నారు.

*** నరసాపురం నుంచే ఉమ్మడి అభ్యర్థిగా పోటీ : శ్రీ రఘురామ కృష్ణంరాజు, నరసాపురం పార్లమెంటు సభ్యులు**

నరసాపురం పార్లమెంటు సభ్యులు శ్రీ రఘురామకృష్ణంరాజు గారు మాట్లాడుతూ.. నేను ఇంకా ఏ పార్టీలో చేరలేదు. ఏ పార్టీలో చేరనప్పటికీ ఒక సైకాసురుడిని దించేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఇద్దరు గొప్ప నాయకులు ఒక వేదిక మీదకు వచ్చారు. ఆ దుర్మార్గుడిని అంతం చేయడానికి, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వచ్చారు. అందుకే ఈ వేదిక మీదకు వచ్చా. అతిత్వరలో నా ఆకాంక్ష నెరవేరబోతోంది. రాబోయే కురుక్షేత్ర సంగ్రామంలో 151 మంది కౌరవులను తుదముట్టించాలి. ఈ ముఖ్యమంత్రి రాజధాని అమరావతిని సర్వనాశనం చేశాడు. ఫ్లోటింగ్ బ్రిడ్జి కొట్టుకుపోయింది. కుప్పం ప్రాంతానికి నీరంటూ మోసం చేశారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ క్యాపిటల్ చేశాడు. కల్తీ మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచేస్తున్నాడు. ఆయన చేసిన అభివృద్ధి లేదు. జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు బేషజాలు పక్కనపెట్టి సర్దుకుపోవాలి. కూటమి విజయానికి పాటుపడాలి. నేను తిరిగి నరసాపురం పార్లమెంటు స్థానం నుంచే కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను" అన్నారు.

*** రాష్ట్ర ప్రజలు కోరుకున్న పొత్తు ఇది : శ్రీ కొణతాల రామకృష్ణ, జనసేన నాయకులు**

జనసేన నాయకులు, మాజీ ఎంపీ శ్రీ కొణతాల రామకృష్ణ గారు మాట్లాడుతూ.. "రాష్ట్రంలో బ్రిటీష్ పాలన సాగుతోంది. వారు దేశాన్ని విభజించి పాలించిన మాదిరి దుష్ట పరిపాలన సాగుతోంది. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి నిస్వార్థ బుద్ధితో పని చేస్తున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు, శ్రీ చంద్రబాబు నాయుడు గారి కలయిక అవసరం. రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్న పొత్తు ఇది. గత ఐదేళ్లలో రాష్ట్రం చిన్నాభిన్నం అయ్యి పూర్తిగా నాశనం అయ్యింది. రాష్ట్రానికి పూర్వ వైభవం తేవాలంటే రాష్ట్రానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు, శ్రీ చంద్రబాబు గార్ల నాయకత్వం అవసరం. ఈ పొత్తుని ముందుకు తీసుకువెళ్లే విధంగా ప్రజలంతా సహకరించాల"ని అన్నారు.

తెలుగు జన విజయ కేతనం సభను దిగ్విజయంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అభినందనలు తెలిపారు. సభ నిర్వహణకు స్థలం ఇచ్చిన శ్రీ నంద్యాల కృష్ణమూర్తి గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. సభ ఏర్పాట్లలో ఎంతో శ్రమించిన తాడేపల్లిగూడెం ఇంఛార్జి శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారికి, తక్కువ వ్యవధిలో సభ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేసిన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్ గారికి, ఆయన బృందానికి సహకరించిన ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు, పోలీస్, రెవెన్యూ విభాగాలకు ధన్యవాదాలు తెలిపారు. సభకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు శ్రీ కొటికలపూడి గోవిందరావు స్వాగతోపన్యాసం చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు శ్రీ కందుల దుర్గేష్ సభా నిర్వహణ బాధ్యతలు చూశారు. జనసేన నాయకులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, శ్రీ బొమ్మిడి నాయకర్, శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు, శ్రీ పత్సమట్ల ధర్మరాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి, జనసేన పిఏసి సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, నియోజక వర్గాల బాధ్యులు, సమన్వయకర్తలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యవర్గ సభ్యులు, టీడీపీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు పాల్గొన్నారు.



*** జనసంద్రమైన తాడేపల్లిగూడెం**

*** రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన జనసేన, టీడీపీ శ్రేణులు**

*** లక్షలాది మంది సాక్షిగా జయకేతనాలు రెపరెపలాడించిన శ్రీ పవన్ కళ్యాణ్, శ్రీ చంద్రబాబు నాయుడు**

తెలుగు జన విజయకేతనం సభ కోసం రాష్ట్రం నలుమూలల నుంచి జనసేన, తెలుగుదేశం పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, తెలుగు మహిళలు లక్షలాదిగా తరలివచ్చారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖ జిల్లాలకు చెందిన ఇరు పార్టీల నాయకులు వందలాది కార్లతో భారీ ర్యాలీలతో సభకు వచ్చారు. ప్రత్తిపాడు వద్ద ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి ఇరు వైపులా కిలోమీటర్ల మేర సభకు వచ్చిన వాహనాలతో జాతీయ రహదారి నిండిపోయింది. సభా ప్రాంగణంతో పాటు తాడేపల్లిగూడెం పట్టణం మొత్తం ఇరు పార్టీల నాయకులు ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలు, జెండాలతో కళకళలాడింది. సభా ఆద్యంతం ప్రాంగణం మొత్తం ఇరు పార్టీల జెండాలను కార్యకర్తలు, వీర మహిళలు రెపరెపలాడిస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో టీడీపీ అధినేత శ్రీ చంద్రబాబు గారు, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక హెలికాప్టర్లలో సభా ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. సభ ఆద్యంతం ఇరు పార్టీల శ్రేణుల జయజయధ్వానాలతో దద్దరిల్లింది.

*** ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

జనసేన, తెలుగుదేశం పార్టీలు సంయుక్తంగా నిర్వహించిన సభా వేదిక ఆద్యంతం తెలుగుదనం ఉట్టిపడింది. ఇరు పార్టీల అధినేతల కలయిక ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన డిజిటల్ ఫ్లెక్సీ చూపరులను ఆకట్టుకుంది. పరశురాముడొచ్చినాడురో అనే పల్లవితో సాగే పాటలు కార్యకర్తలను ఉత్సాహపరిచాయి. తెలుగుదనం ఉట్టిపడేలా వేదిక మీద ప్రదర్శించిన గరగ నృత్యాలు, డప్పు వాయిద్యాలు ఆహూతులను అలరించాయి.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 29 ఫిబ్రవరి 2024




## ఛలో తాడేపల్లిగూడెం సభకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి 4 బస్సులు 40 కార్లు




శతఘ్ని న్యూస్: విజయవాడ, ఛలో తాడేపల్లిగూడెం సభకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి 4 బస్సులు 40 కార్లతో బయలుదేరిన జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ నగర అధ్యక్షులు మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్. తెలుగు జన విజయకేతనం సభ సభకు బయలుదేరుతున్న బస్సులకు కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, గుజారి అమర్, రాయల్ సేన ఈశ్వర్, పిల్లా శ్రీనివాసరావు, గోపిశెట్టి వెంకన్న, పోతిన సాంబశివరావు తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. ప్రచార కమిటీ విజయవాడ అర్బన్ సమన్వయకర్త తిరుపతి సురేష్ ఛలో తాడేపల్లిగూడెం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జై చంద్ర రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పోతుల సాయినాథ్



శతఘ్ని న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం: ములకలచెరువు లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా నియమితులైన దాసరిపల్లి జై చంద్ర రెడ్డిని జనసేన పార్టీ ఆదేశాల మేరకు దాదాపుగా 50 వాహనాలతో 500 మంది జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులతో తంబళ్లపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ (పిఓసి) పోతుల సాయినాథ్ భారీ ర్యాలీగా వెళ్లి జనసేన పార్టీ తరపున శుభాకాంక్షలు శుభాభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున మనసా వాచా కర్మేనా మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి నిర్ణయానికి కట్టుబడి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారికి కానుకగా ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## టిటిడి వెంకటేశ్వర ఆపన్న హృదయ పథకానికి పత్తి చంద్రశేఖర్ లక్ష విరాళం



శతఘ్ని న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గం: తిరుమల తిరుపతి దేవస్థానం చిన్నపిల్లల గుండె ఆపరేషన్ల కోసం ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర ఆపన్న హృదయ పథకానికి జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ రూ లక్ష రూపాయలు వితరణ గావించారు. మంగళవారం చెక్ ను టిటిడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ధర్మారెడ్డి, టిటిడి పాలకమండలి సభ్యులు అశ్వర్థ నాయక్ సమక్షంలో అందజేశారు. తన మాతృమూర్తి పత్తి సరోజమ్మ కోరిక మేరకు రూ లక్ష రూపాయల వితరణ చేసినట్టు పత్తి చంద్రశేఖర్ తెలిపారు.

## దక్షిణలో కొనసాగుతున్న కందుల పర్యటనలు



శతఘ్ని న్యూస్: విశాఖ, 36 వ వార్డు రంగ రీజు వీధికి చెందిన పెళ్లి కుమార్తె యశోదకు బంగారు తాళిబొట్టు, పట్టు బట్టలు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఏమీ ఆశించకుండా జనసేన పార్టీలో చేరానని, పార్టీలో చేరినప్పటి నుంచి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పలు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నానని వీలైనంత మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 36 వ వార్డు అధ్యక్షులు పడమటి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, (విజయవాడ ), గణేష్, లలిత, అప్పారావు, హేమ, కుమారి, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నా ఊపిరి ఉన్నంత వరకు నా ప్రతి అడుగు పవన్ కళ్యాణ్ తోనే: తిప్పన దుర్యోధన రెడ్డి



శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం, నా ఊపిరి ఉన్నంత వరకు నా ప్రతి అడుగు పవన్ కళ్యాణ్ తోనే ఇందులో ఏ సందేహం లేదు నూటికి నూరు పాళ్ళు ఆయన నిర్ణయమే నా నిర్ణయం. ఆయన మా ఇచ్ఛాపురం నుండి జనసేన టికెట్ ఇవ్వకపోవడంతో మనసంతా గందరగోళంగా అనిపించింది కానీ ఆయన తీసుకున్న నిర్ణయం ఈ రాష్ట్ర ప్రజలకు భవిషత్తు మార్గం అని నమ్మి నేనే ఆయన వెంటనే ఈ జన్మకి నడుస్తాను. ఇందులో ఎటువంటి సందేహం లేదు అని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధన రెడ్డి చెప్పారు. రానున్న ఎన్నికల్లో జనసేన–టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపిస్తాం ప్రభుత్వం ఏర్పడుతుంది అని చెప్పారు.

## రాష్ట్ర క్షేమం కోసం నిస్వార్థంగా పని చేసే నాయకుడు పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందక అనీల్, నెయ్యిగాపుల సురేష్, సిరిపురపు గౌరీ మరియు రేవల దుర్గా తదితరులు జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పడాల అరుణని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కలయికలో నియోజకవర్గంలో అనేక అంశాలపై చర్చించారు. వాటిని ముఖ్యంగా కొన్ని అంశాలు వివరించి చెప్పారు అవి ఏమిటి అంటే రాష్ట్ర క్షేమం కోసం నిస్వార్థంగా పని చేసే నాయకుడు పవన్ కళ్యాణ్ కావున వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జనసైనికులు సిద్ధమవ్వాలి తెలిపారు. అలాగే పొత్తులో భాగంగా రెండు పార్టీల్లోనూ కొన్ని త్యాగాలు తప్పవు కావున ప్రతిపక్షాలు మాట్లాడే మాటలు పక్కన పెట్టండి అని ముఖ్యంగా వైసీపీ నాయకులు కావాలనే గొడవలు సృష్టిస్తారు జాగ్రత్తగా ఉండండి అని ప్రస్తుత రాజకీయాలు వివరించారు. అనంతరం పడాల అరుణ రాజకీయ అనుభవాలు జనసైనికులకి నాయకులతో పంచుకున్నారు.

## హర్ ముస్లిం జనసేన – టీడీపీ కె సాత్ రెండవ రోజు




శతఘ్ని న్యూస్: చంద్రగిరి, హర్ ముస్లిం జనసేన – టీడీపీ కె సాత్ రెండవ రోజు దామల చెరువులో రెడ్డివారివీది, మకాన్ వీధి, ఊటు కాలువ, మౌలాలిపేటలో నిర్వహించి ఇపుడున్న ఈ వైసీపీ ప్రభుత్వం ఏవిధంగా ముస్లిం సోదరులను మోసం చేస్తోంది అనేది వివరించి జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం, పవన్ కళ్యాణ్ ఆశయాలు, చంద్రబాబు విజన్ మన రాష్ట్రనికి, మరి ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన – టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పులివర్తి నాని గెలుపు ముస్లిం సోదరులకు ఎంత అవసరము, ప్రజల అండ దండలతో నాని చంద్రగిరి నియోజకవర్గంలో గెలిస్తే ముస్లింలకు జరిగే మేలు వివరించి ముందుకు సాగడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన – టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 29 ఫిబ్రవరి 2024


## జ్యోతుల శ్రీనివాసు ఆధ్వర్యంలో ఛలో తాడేపల్లిగూడెం సభకు పిఠాపురం జనసేన



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పత్తిపాడు వద్ద జరిగిమ జనసేన– తెలుగుదేశం పార్టీల ఉమ్మడి బహిరంగసభకుకు దుర్గాడ గ్రామ జనసేననాయకులు, జనసైనికులు, జనసేన కార్యకర్తలు కలిసి 140 మంది పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాసు నాయకత్వంలో జనసేన నాయకులు మరియు జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు ఆధ్వర్యంలో రెండు బస్సులు, నాలుగు కార్లలలో వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశిలింక బాస్కరరావు, మేడిబోయిన సత్యనారాయణ, రావుల తాతారావు, జ్యోతుల నానాజీ, సతీష్, మొగిలి శ్రీను,ఇంటి వీరబాబు, గొల్లపల్లి శివ, శాఖ సురేష్, మేడిబోయిన శ్రీను,చేశెట్టి భద్రం, కీర్తి చిన్నా, మంతిన గణేష్, బండి చంటిబాబు, ఇంటి నాగేశ్వరరావు, ఆకుల వెంకట్స్వామి, ఉయ్యూరి సతీష్, ఆకుల నాగన్న, కొలా నారాయణరావు, పసగడుగు నాగేశ్వరరావు, ఉలిశెట్టి వేణు, గిడుతూరి బెన్నయ్య, జ్యోతుల రాము, మాగాపు కన్నయ్య, జీలకర్ర బాను, ఉలిశెట్టి తేజ,జ్యోతుల గణేష్, కొలా నాని, నాగబోయిన వీరబాబు, జ్యోతుల చిన్నయ్య, జ్యోతుల శివ, విప్పర్తి శ్రీను, దడాల రాజుబాబు, విప్పర్తి కృపాకర్, పెదపాటి కామరాజు, దడాల ప్రకాష్, శివకొటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## చలో తాడేపల్లిగూడెం పోస్టర్ల ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: నందిగామ నియోజకవర్గం: నందిగామ జనసేన పార్టీ కార్యాలయం నందు మంగళవారం టిడిపి జనసేన నందిగామ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య మరియు నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి తెలుగు జన విజయకేతనం జెండా చలో తాడేపల్లిగూడెం కార్యక్రమం యొక్క పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. బుధవారం జరగబోవు తాడేపల్లిగూడెం భారీ బహిరంగ సభకు ఇరు పార్టీల కార్యకర్తలను సమన్వయపరిచి సభకు పాల్గొనేలా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై చర్చించారు, రాబోవు 2024 ఎన్నికలకు ఇరు పార్టీల శ్రేణులను సమన్వయపరిచి ఉమ్మడి అభ్యర్థి యొక్క విజయమే లక్ష్యంగా పని చెయ్యాలని వారితో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రజలందరూ వైసిపి విముక్త ఆంధ్ర ప్రదేశ్ ని కోరుకుంటున్నారనీ, ప్రజా క్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం మా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు అధికార పార్టీ ఓటు చేయలనివ్వని అనే నినాదంతో టిడిపి పార్టీతో పొత్తు పెట్టుకుని జనసేన పార్టీ వాళ్ళందరము పొత్తు ధర్మం పాటిస్తూ ముందుకు వెళ్తున్నాం. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెంలో జరగబోవు భారీ బహిరంగ సభకు నందిగామ నియోజకవర్గం నుండి ఇరు పార్టీ శ్రేణులను కలుపుకొని వెళ్ళి సభను విజయవంతం చేసే దిశగా ఈరోజు అందరూ కలిసి చర్చించాము. వచ్చే ఎన్నికల్లో జనసేన టీడీపి ప్రభుత్వాన్ని స్థాపిస్తాం అని రమాదేవి అన్నారు. ఈ కార్యక్రమానికి నందిగామ నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం కొరకు జనసేన విరాళం

శతఘ్ని న్యూస్: పిఠాపురం మండలం చిత్రాడ ఈబీసీ కాలనీలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం కొరకు జనసేన పార్టీ నాయకులు పుణ్యమంతుల సూర్యనారాయణ మూర్తి 10 వేల రూపాయలు అమ్మవారికి విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్రాడ గ్రామ ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు మరియు జనసేన నాయకులు పిండి శ్రీను, టైల్స్ బాబీ, వినకుండ అమ్మాజీ, మల్లం శ్రీనివాసరావు, నామ శ్రీకాంత్, పి.ఎస్.ఎన్ మూర్తి, పెంకే జగదీష్, బస్వా గోపి, బావిశెట్టి నందీశ్వరరావు, డి. దుర్గ బాబు,ప్రవీణ్, లోవ బాబు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 5వ రోజు

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం సీతంపేట మండలం రామనగరం గ్రామంలో పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కూరంగి నాగేశ్వరరావు (ఎస్.బి.ఐ రిటైర్డ్ మేనేజర్) జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 5వ రోజు రామనగరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, త్వరలోనే వైఎస్ఆర్సిపికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని, నాగేశ్వరరావు అన్నారు. జనసేన తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది అని కూరంగి నాగేశ్వరరావు తెలియజేశారు. స్థానిక నాయకులు సుందరరావు, పవన్, సీతంపేట మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం, పాలకొండ మండల జనసేన నాయకులు డొంపాక సాయి కుమార్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



